క్లుప్తంగా

గురుకులాల్లో నాణ్యమైన విద్య



న్యూశాయంపేట: మైనార్టీ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతోందని, ఈమేరకు విద్యార్థులను గురుకులాల్లో చేర్పించాలని హనుమకొండ హంటర్‌రోడ్డులోని కాజీపేట మైనార్టీ బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సౌజన్య తెలిపారు. ఈమేరకు అధ్యాపకులు, సిబ్బందితో కలిసి ప్రభుత్వ పాఠశాలలు, మసీదుల్లో అడ్మిషన్ల కోసం శుక్రవారం ప్రచారం నిర్వహించారు.

ఈ-శ్రామ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కాశిబుగ్గ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రామ్ పథకాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ సర్కిల్ -2 సహాయ కార్మిక శాఖ అధికారి వినోద్‌కుమార్ సూచించారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. నగరంలో కార్మికులు పనిచేసే పలు ప్రదేశాలను శుక్రవారం సందర్శించి వారికి అవగాహన కల్పించారు.

పెరిక క్యాలెండర్ ఆవిష్కరణ



విద్యారణ్యపురి: పెరిక సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను పెరిక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వడ్డె రవీందర్, అధ్యక్షుడు బొల్ల వీరప్రతాప్ ఆవిష్కరించారు. హనుమకొండలోని గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈశ్వర్‌కుమార్, కోశాధికారి బిళ్ల సుదర్శన్, ఉపాధ్యక్షుడు బెడిద అనిల్, ఆడిటర్ పెరం రవీందర్, బాధ్యులు చింతం ధనుంజయ్, గజవెల్లి వేణుమాధవ్, దొమ్మటి భాస్కర్, తొంగరి శ్రీనివాస్, నల్లపు కోటేశ్వర్, బెడిత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బూట్ల పంపిణీ



మామునూరు: వరంగల్ మండలంలోని హాకీ క్రీడాకారులకు శుక్రవారం బూట్లు పంపిణీ చేశారు. న్యూ జాన్సన్ మామునూరు క్యాంప్ ఆధ్వర్యంలో హాకీ కోచ్ ఎండి.హుస్సేన్ నేతృత్వంలో క్రీడాకారులకు దాత జైపాల్‌రెడ్డి షూలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్పెషల్ పోలీస్ రిటైర్డ్ అధికారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఇనుగాల జోగిరెడ్డి, నాగరాజు, అబ్దుల్లా, పండరినాథ్, సతీష్, విక్రమ్, హరీష్ పాల్గొన్నారు.

పార్టీలో మహిళల పాత్ర కీలకం



హసన్‌పర్తి: పార్టీ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 65వ డివిజన్ మహిళా కమిటీని ఎమ్మెల్యే శుక్రవారం ప్రకటించారు. ఈమేరకు అధ్యక్షురాలు రమాదేవి, ప్రధాన కార్యదర్శి డి.నిర్మలకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దివ్యారాణి, మాజీ కార్పొరేటర్ రాజునాయక్, పీఏసీఎస్ చైర్మన్ ఉదయ్‌కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ముగ్గుల పోటీలు

మడికొండ: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 8న మడికొండ మెట్టుగుట్ట ఆర్చి ఎదురుగా ఉన్న వ్యాసపురి కాలనీలోని శ్రీవేదవ్యాస పబ్లిక్ స్కూల్, విద్యారణ్య సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సేవా భారతి సభ్యుడు మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మహిళలు 98662 71830, 81437 99532 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

కనీస వేతనాలు చెల్లించాలి

హన్మకొండ అర్బన్: మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అందించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.రజిత డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ తహసీల్దార్ కార్యాలయంలోని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. కనీస వేతనం రూ.26 వేలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సరోజ, సుశీల, రమ, వినోద పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

మడికొండ: కాజీపేట మండలం రాంపూర్ గ్రామం వడ్డెర కాలనీలోని మండల పరిషత్ పాఠశాలకు పోర్టబుల్ అంప్లిఫయర్, సౌండ్ బాక్స్, మైక్‌సెట్‌ను ఇన్నర్‌వీల్ క్లబ్ వరంగల్ ప్రెసిడెంట్ భార్గవి అందజేశారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం సంధ్యారాణి, మండల నోడల్ ఆఫీసర్ మనోజ్‌కుమార్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు మాలకొండారెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం



కాశిబుగ్గ: అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది



కాజీపేట రూరల్: డీజిల్‌షెడ్‌లో..

కాశిబుగ్గ: అగ్ని ప్రమాదాల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని వరంగల్ అగ్నిమాపక కేంద్ర అధికారి శ్రీనివాస్‌రావు సూచించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ - జాగ్రత్తలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక పరికరాల పనితీరు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ చేసి చూపించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.శ్రీధర్, వీర ఉపేందర్, శ్రీనివాస్, రవీందర్, భిక్షపతి, లావణ్య, కవిత, చంద్రకళ, ధనలక్ష్మి, కళావతి, రమేష్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట రైల్వే లోకోషెడ్‌లో ఫైర్ మాక్‌డ్రిల్

కాజీపేట రూరల్: అగ్ని ప్రమాదాలపై కాజీపేట రైల్వే డీజిల్ లోకోషెడ్ ప్రాంగణంలో హనుమకొండ ఫైర్ స్టేషన్ సిబ్బంది శుక్రవారం అవగాహన మాక్ డ్రిల్ నిర్వహించారు. ఫైర్ స్టేషన్ ఆఫీసర్ నాగరాజు ఆధ్వర్యంలో డీజిల్‌లోకోషెడ్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అనే పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీజిల్ షెడ్ డీఎంఈ హనుమనాయక్, ఏడీఎంఈలు భానుప్రకాష్, నాగరాజశేఖర్, ఏసీఎంటీ రవీంద్రకుమార్, ఎల్ఎఫ్ రాజశేఖర్, ఈఎఫ్ రమేష్‌కుమార్, జనరల్ ఫోర్‌మెన్ శ్రీనివాస్‌నాయక్, హనుమకొండ ఫైర్‌స్టేషన్ లీడింగ్ ఫైర్‌మెన్ జనార్దన్, ఫైర్‌మెన్ రవీందర్ రెడ్డి, ఎం.శ్రీనివాస్, డ్రైవర్ జి.నర్సింహ, హోంగార్డు రవికుమార్, రైల్వే సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మహాసభలో మాట్లాడుతున్న చీఫ్‌విప్

రామన్నపేట: కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. వరంగల్ ఎంజీఎం జంక్షన్ సమీపంలోని రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ అనుబంధ జిల్లా మహాసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ బల్దియా కమిషనర్‌తో సంప్రదింపులు జరిపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సొసైటీకి తన గౌరవ వేతనం నుంచి రూ.50 వేల చొప్పున మూడు నెలల పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. మేయర్ సుధారాణి, కుడా చైర్మన్ సుందర్‌రాజు యాదవ్ పాల్గొన్నారు.

అయ్యప్ప పాటల సీడీ ఆవిష్కరణ

హన్మకొండ: అయ్యప్ప పాటల సీడీని చీఫ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్, నాయకులు, అయ్యప్ప భక్తులు చాగంటి రమేష్, రాచర్ల జగన్, రుద్రోజ్ సంపత్ పాల్గొన్నారు.

చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌కు సన్మానం

హన్మకొండ: కాకతీయ పట్టణాభివృద్ధి శాఖలో ప్లానింగ్ ఆఫీసర్ నుంచి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (సీపీఓ)గా పదోన్నతి పొందిన అజిత్‌రెడ్డిని కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి సన్మానించారు. హనుమకొండలోని స్వగృహంలో మర్రి యాదవరెడ్డిని చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అజిత్‌రెడ్డిని యాదవరెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

కాజీపేట అర్బన్: ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పోలీసుశాఖ భరోసా కేంద్రం కౌన్సిలర్లు రజిత, పవిత్ర సూచించారు. కాజీపేట మండలం న్యూశాయంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో గర్ల్స్ చైల్డ్ పేరిట ఏర్పాటు చేసిన సదస్సులో కౌన్సిలర్లు మాట్లాడారు.

లయన్స్ క్లబ్ ముందంజ

హసన్‌పర్తి: సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందంజలో ఉందని క్లబ్ జిల్లా లీడర్‌షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ అజిత్‌కుమార్ అన్నారు. లయన్స్ క్లబ్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సీలింగ్ ఫ్యాన్, కుర్చీలను శుక్రవారం బహూకరించారు. క్లబ్ కార్యదర్శి శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కృపాకర్, జోన్ చైర్మన్ గంగారపు రజనీకాంత్, జిల్లా లీడర్‌షిప్ సభ్యుడు చెన్నూరి శ్రీనివాస్, క్లబ్ మాజీ అధ్యక్షుడు నాగమల్ల సుధీర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

కాజీపేట: బలాదూర్‌గా ఎందుకు తిరుగుతున్నావని తల్లి మందలించడంతో కోపంతో ఇంటి నుంచి కుమారుడు క్యాతం రోహిత్ (18) కనిపించకుండా పోయిన ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి తెలిపారు. బాధితుడి తల్లి క్యాతం విజయ శుక్రవారం కాజీపేట పీఎస్‌లో ఫిర్యాదు చేసింది.

అక్రమాలపై ప్రజలు ప్రశ్నించాలి



లోగో విడుదల చేస్తున్న సుదర్శన్

ఖిలా వరంగల్: ప్రజాధనం దుర్వినియోగం, అక్రమాలపై ప్రభుత్వాలు, అధికార యంత్రాంగాన్ని ప్రజలు ప్రశ్నించాలని సమాఖ్య ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, సీసీసీ ఉపాధ్యక్షుడు మొగిలిచెర్ల సుదర్శన్ సూచించారు. వరంగల్ శివనగర్‌లోని వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యాలయంలో న్యాయవాదులు మురారిశెట్టి యశ్వంత్‌కుమార్, బండి అనిల్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో 1915 టోల్‌ఫ్రీ నంబర్ లోగోను విడుదల చేసి సుదర్శన్ మాట్లాడారు. ఆహారం కల్తీ, తూకంలో మోసం, అధిక ధరలు, రేషన్‌షాపులు, సివిల్ సప్లయ్ గోదాముల్లో అక్రమాలపై ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావేశంలో న్యాయవాదులు రాయబారపు భిక్షపతి, శ్రీనివాస్, అల్లాడి వీరభద్రయ్య, రాజేష్, కార్తీక్, సతీష్, శ్రీధర్, చిరంజీవి పాల్గొన్నారు.

స్నేహభావం పెంపునకు క్రీడలు దోహదం



బహుమతులు అందజేస్తున్న వరదారెడ్డి

హసన్‌పర్తి: క్రీడా పోటీలతో కళాశాలల కరస్పాండెంట్లలో స్నేహభావం పెంపొందుతుందని ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్, తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎ.వరదారెడ్డి అన్నారు. అన్నాసాగరంలోని ఎస్సార్ యూనివర్సిటీ మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కాలేజెస్ మేనేజ్‌మెంట్ క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ప్రైవేట్ జూనియర్ కాలేజెస్ మేనేజ్‌మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, టీపీజేఎంఏ జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, కార్యదర్శి సురేందర్‌రెడ్డి, కోశాధికారి రాజు పాల్గొన్నారు.

బీసీలకు 50శాతం రిజర్వేషన్ ప్రకటించాలి



మాట్లాడుతున్న శనిగరపు రాజు

హన్మకొండ అర్బన్: బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50శాతం రిజర్వేషన్ ప్రకటించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు నగరంలోని ఏకశిల పార్కు వద్ద శనివారం చేపట్టనున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎస్పీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు కోరారు. బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రాజు మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా జోనల్ కన్వీనర్ అడ్లూరి పద్మ, తాళ్లపల్లి విజయ్, ఇల్లంద భాస్కర్, తాళ్లపల్లి ప్రదీప్, కోటి, మీసాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సహకరించాలి



కలెక్టర్‌కు పూలమొక్క అందిస్తున్న కార్యవర్గం

హన్మకొండ: గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సహకరించాలని ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు కోరారు. ఈమేరకు హనుమకొండ సర్క్యూట్ హౌస్‌లో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్‌తో పాటు కార్యవర్గ సభ్యులు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ప్రెస్‌క్లబ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

హన్మకొండ అర్బన్: గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాలని హనుమకొండ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. ఇటీవల ఎన్నికైన ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు.. కలెక్టర్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

క్వెస్ట్ ఒలింపియాడ్‌లో 'రామన్' ప్రతిభ



హన్మకొండ: క్వెస్ట్ గణిత ఒలింపియాడ్‌లో హనుమకొండ సుబేదారిలోని రామన్ హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని హైస్కూల్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్, డైరెక్టర్ పురుషోత్తం తెలిపారు. గురువారం రాత్రి విడుదలైన ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు 2వేల లోపు ర్యాంకులను వంద మంది సాధించారని, జాతీయ స్థాయిలో 20లోపు ర్యాంకులను నలుగురు విద్యార్థులు సాధించారని వివరించారు. ఈ సందర్భంగా వారిని అభినందించినట్లు తెలిపారు.

రుద్రేశ్వరుడి సేవలో మాజీ మంత్రి



హన్మకొండ కల్చరల్: వేయి స్తంభాల దేవాలయంలో శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ దేవాదాయశాఖ మంత్రి, మాజీ టీటీడీ బోర్డు చైర్మన్ కనుమూరి బాపిరాజు కుటుంబ సమేతంగా పూజలు చేశారు. బాపిరాజు వెంట ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఉన్నారు. ఆలయ ప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ, అర్చకులు వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించారు. రుద్రేశ్వరస్వామికి పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలు, మహాదాశీర్వచనం అందించారు. ఉపేంద్రశర్మ ఆలయ విశిష్టతను వివరించారు.

వైభవంగా ఆరుద్ర నక్షత్ర ద్వార దర్శనం

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రాంగణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఆరుద్ర నక్షత్ర ఉత్తర ద్వార దర్శనం శుక్రవారం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు వెంకటేశ్వరచార్యుల ఆధ్వర్యంలో రామలింగేశ్వరస్వామి పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మంచాల కృష్ణమూర్తి, రావికుంటి అశోక్, శ్రీరాంరాజేష్, ఆడెపు శ్యాంసుందర్, కనుకుంట్ల సుధాకర్, నవీన్, ఓరుగంటి విమల, మంచాల రాణి, శ్రీదేవి, శైలజ, భక్తులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వర ఆలయంలో..

వరంగల్ చౌరస్తా: కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. కాశీ విశాలాక్షి, అన్నపూర్ణ, విశ్వేశ్వర స్వామి, మూలవిరాట్‌ను సుందరంగా అలకరించి, భక్తులకు ఉత్తర ద్వార దర్శనమిచ్చారు. అర్చకుడు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ ఆకారపు హరీష్ - స్వాతి దంపతులు, ఆలయ అర్చకులు రాపాక జగన్మోహన్ శర్మ, ఫణి శర్మ, తరుణ్ శర్మ, పశుపతి శర్మ పాల్గొన్నారు.

'అధ్యాపకుల' సమస్యలు పరిష్కరించాలి



వీసీకి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో కాంట్రాక్టు అధ్యాపకులుగా పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి వీసీ తాటికొండ రమేష్‌ను కోరారు. శుక్రవారం కేయూకు వచ్చిన నర్సిరెడ్డిని కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్, ఇతర బాధ్యులు కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం నర్సిరెడ్డి వారితో కలిసి వీసీ రమేష్ వద్దకు వెళ్లి కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి వీసీ సానుకూలంగా స్పందించారని కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్ తెలిపారు. నర్సిరెడ్డితోపాటు కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం కేయూ జనరల్ సెక్రటరీ ఆర్‌డీ ప్రసాద్, ఉపాధ్యక్షుడు డాక్టర్ టి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

గొర్రెకుంట భూములను పేదలకు పంచాలి



ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

కరీమాబాద్: గొర్రెకుంటలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేడ్కర్ (ఆర్పీఐఏ) జిల్లా కమిటీ బాధ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఏకశిల పార్కు నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ గీసుగొండ మండలంలోని గొర్రెకుంట శివారు సర్వే నంబర్ 224/ఎ, సర్వే నంబర్లు 95, 82/1 లలోని ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని పేర్కొన్నారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను జీఓ నంబర్లు 58, 59 ప్రకారం పేదలకు ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయాలని వారు కోరారు.

రుద్రమదేవి ఏకపాత్రాభినయానికి పురస్కారం



జాతీయ పురస్కారం అందుకుంటున్న కావ్య

హన్మకొండ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్ 32వ వార్షికోత్సవం సందర్భంగా తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఇటీవల జరిగిన ఉత్సవాల్లో వరంగల్‌కు చెందిన ఫ్రెండ్స్ కల్చరల్ యూనిట్ సభ్యులు పాల్గొని ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా వీరనారి రుద్రమదేవి ఏకపాత్ర ప్రదర్శనను ఉత్తమ ఏకపాత్రగా ప్రకటించి శ్రీకృష్ణదేవరాయ జాతీయ పురస్కారాలను అందజేశారు. రాణి రుద్రమదేవిగా అభినయం చేసిన టింగిల్‌కార్ కావ్య, దర్శకత్వం వహించిన బిటవరం శ్రీధరస్వామికి నిర్వాహకులు పురస్కారాలు అందజేశారు. ఈమేరకు ఫ్రెండ్స్ కల్చరల్ యూనిట్ కార్యదర్శి బుర్ర రమేష్, వరంగల్ కార్యవర్గం సభ్యులు కవి అంపశయ్య నవీన్, బన్న అయిలయ్య, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, బరిపాటి గోపి, వరంగల్ రంగస్థల కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు కాజీపేట తిరుమలయ్య, మూర్తి, మట్టివాడ, అజయ్, పూర్ణచందర్ హర్షం వ్యక్తం చేశారు.

సంక్షిప్తంగా

శ్రీనివాస్‌కు డాక్టరేట్

కేయూ క్యాంపస్: స్టేటస్ ఆఫ్ ట్రైబల్ ఉమెన్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ స్టేట్ ఏ సోషియాలజికల్ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు.

పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలిగించిన సీపీ

హన్మకొండ: చట్ట విరుద్ధంగా వ్యవహరించి ప్రైవేట్ సెటిల్‌మెంట్లను ప్రోత్సహించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంటూ పోలీస్ వ్యవస్థపై సామాన్య ప్రజలకు నగర పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ నమ్మకం కలిగించారని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు అన్నారు.

నెబ్యులైజర్ అందజేత

రామన్నపేట: రైల్వేగేట్ నివాసి రామా కోటేశ్వర్‌రావు అస్తమాతో బాధపడుతూ మంచానికే పరిమితమై ఆర్థిక పరిస్థితుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలో ఆయనకు రామన్నపేట రాజేంద్రప్రసాద్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు శుక్రవారం నెబ్యులైజర్ అందజేశారు.

జర్నలిస్టుల సాధికారతే ధ్యేయం

నయీంనగర్: జర్నలిస్టుల సాధికారతే తమ ధ్యేయమని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ తొలి ఈసీ సమావేశం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగింది. ఈనెల25 లోపు ప్రమాణ స్వీకారం, అభినందన సభ నిర్వహించాలని తీర్మానించారు.

ఆలయానికి రూ.2 లక్షల విరాళం

హసన్‌పర్తి: నాగారంలో నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ విరాళం అందజేశారు. ఈమేరకు రూ.2 లక్షలను ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాగారం అధ్యక్షుడు దామెర రాజుకు అందించారు.

వరల్డ్‌కప్ బెస్ట్ టీం లీడర్‌కు సన్మానం

న్యూశాయంపేట: ఖతర్ దేశంలో వరల్డ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలు ఇటీవల జరిగాయి. ఆ పోటీల్లో వరంగల్ మౌలాలీకి చెందిన మహ్మద్ నేహాల్.. వలంటీర్లకు టీం లీడర్‌గా పనిచేస్తూ బెస్ట్ టీం లీడర్ అవార్డును అందుకున్నాడు. ఈమేరకు నేహాల్‌ను డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, తదితరులు శుక్రవారం సత్కరించారు.

షిమ్లాకు రైలు సౌకర్యం కల్పించాలి

హన్మకొండ: రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం వరంగల్ నుంచి షిమ్లాకు రైలు సౌకర్యం కల్పించాలని నమో నమో మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వెలిదె శివ డింగరి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాసినట్లు తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

హన్మకొండ అర్బన్: శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని వధాన్య జన సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు వడ్డెపల్లి పాఠశాలలో బహుమతులను కార్పొరేటర్ అభినవ్‌భాస్కర్ ప్రదానం చేశారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్‌కు విద్యార్థి ఎంపిక

నయీంనగర్: ఈనెల 9నుంచి 11వరకు జరగనున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కిషన్‌పురలోని మాస్టర్‌జీ హైస్కూల్ విద్యార్థి సయ్యద్ బుష్రఫాతిమా ఎంపికైందని ప్రిన్సిపల్ బండారి రజిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి ఫాతిమా, ఉపాధ్యాయులను మాస్టర్‌జీ విద్యాసంస్థల చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ అభినందించారు.

క్రీడాకారుడికి సన్మానం

నయీంనగర్: ఇండో - నేపాల్ గ్రామీణ క్రీడలు -2022లో పాల్గొని బంగారు పతకం సాధించిన హనుమకొండ కాపువాడకు చెందిన ముదాసర్ హుస్సేన్‌ను హనుమకొండ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి సన్మానించారు.

క్రీడాకారులకు చేయూత

ఖిలా వరంగల్: తవక్కల్ వెల్ఫేర్ ట్రస్టు కార్యాలయంలో జేసీసీ జామియా క్రికెట్ జట్టుకు రూ.15 వేల ఆర్థిక సాయాన్ని వరంగల్ జిల్లా తవక్కల్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ ఎంఏ.జబ్బార్ అందజేశారు.

అనాథల మధ్య పుట్టినరోజు వేడుకలు

హన్మకొండ: సులక్ష్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మండువ సంతోష్ తన పుట్టినరోజు వేడుకలను హనుమకొండ వడ్డెపల్లిలోని ఒయాసిస్ అనాథాశ్రమం, హంటర్ రోడ్డులోని ఏకశిల వృద్ధాశ్రమాల్లో శుక్రవారం జరుపుకున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కాజీపేట: రూ.10లక్షల వ్యయంతో చేపట్టిన విద్యానగర్ కాలనీలోని హిందూ శ్మశాన వాటికకు వెళ్లే దారిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ విజయశ్రీ శుక్రవారం ప్రారంభించారు.

నియామకం

కాశిబుగ్గ: తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువత విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నగరంలోని ఓసిటీకి చెందిన పోలు అమర్‌చంద్‌ను నియమించారు. ఈమేరకు నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బండా ప్రకాశ్ అందజేశారు.

నేడు సహాయ గణాంకాధికారుల సమావేశం

వరంగల్ రూరల్: జిల్లాలోని మండలాలవారీగా ఉన్న సహాయ గణాంకాధికారుల నెలావారీ సమావేశం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి గుర్రాల జీవరత్నం ఒక ప్రకటనలో తెలిపారు.

రుణాల దరఖాస్తుల గడువు పొడిగింపు

వరంగల్ రూరల్: మైనార్టీ రుణాల కోసం దరఖాస్తుల గడువును ఈనెల 9వరకు పొడిగించినట్లు వరంగల్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె.విక్రమ్ కుమార్ తెలిపారు. వివరాలకు 95505 60175 నంబర్‌లో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

పెరిగిన వండర్‌హాట్ మిర్చి ధర

వరంగల్ రూరల్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో వండర్‌హాట్ మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.37 వేలు, కనిష్ఠం 31వేలు పలికిందని ఉన్నతశ్రేణి కార్యదర్శి రాహుల్ తెలిపారు.

ఫొటో మార్ఫింగ్ చేసి.. ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసి..

హసన్‌పర్తి: ఓ యువకుడి ఫొటోను ఆకతాయిలు మార్ఫింగ్ చేసి ఫోన్‌నంబర్‌తో సహా ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. అసభ్యకరమైన పదాలను పొందుపరిచారు. దీంతో సదరు యువకుడికి బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఈక్రమంలో బాధితుడు కేయూ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేశాడు.

పోలీసుల అదుపులో బీజేపీ నేతలు

ఖిలా వరంగల్ : వరంగల్‌లో బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం ధర్నా నిర్వహించిన బీజేపీ నాయకులు కునుకు సతీష్, మాదిన రాజు, మార్టిన్ లూథర్, మండల భూపాల్‌ను మిల్స్ కాలనీ పోలీసులు శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు భారీగా పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఆ నలుగురిని సీపీ కార్యాలయానికి తరలించే యత్నం చేయగా కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



కాజీపేట అర్బన్: బీజేపీ బలోపేతానికి బూత్‌స్థాయి నుంచి ప్రతీకార్యకర్త కృషి చేయాలని పార్టీ పశ్చిమ నియోజకవర్గ పాలక్ గూడురు నారాయణరెడ్డి తెలిపారు. నగర పర్యటనలో భాగంగా గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్‌లోని న్యూశాయంపేటలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామిండ్ల బాబురావు ఇంటికి శుక్రవారం నారాయణరెడ్డి విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, కార్పొరేటర్ చాడ స్వాతి, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రభాకర్, మురళీధర్‌గౌడ్, కందకట్ల సత్యనారాయణ, కడవేరు శ్రీనివాస్, అల్లెపు వేణు, శివరాత్రి వెంకటేష్, కుమారస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డిని సత్కరించారు.